# చంద్రంపేట

## శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

జాముప్రొద్దెక్కింది. అప్పుడు గడ్డిగంపనెత్తినిపెట్టుకొని చేతబారిగపట్టుకొని వచ్చేడింటికి - ఇల్లేమిటి? చుట్టుగుడిసె ఒకటేనట్టిల్లు. ఒకటేచిన్నగుమ్మం. బారిగ ఇలువరంగోడకు చేరవేసి, గడ్డిగంప మునివాకిటదించి పుట్టగోచీ సవరించుకుంటూ గుమ్మంలోకి అలసటగా చూచేడు. అలసటేమి? వేకువనులేచివెళ్ళి మెల్లగా వాడిబారిగెతో గీచిగీచి కూడపెట్టిన గడ్డిగంపను తెచ్చేడు - ఇందులో శరీరమలసే పనేమీ లేదు - అయితేనేం? అప్పుడు గొల్లవాడు ప్రొద్దేవానికి గడియారం. ఒక్క అప్పుడే అన్నమాటేమిటి? వ్యవసాయం పాటుపడే ప్రతి జీవిన్నీ ప్రొద్దుచూచుకునే ఆహారాదులు సకాలాన తీసుకుంటాడు - వేళ ఏమాత్రం అతిక్రమించినా నిలువలేడు. వాని ఆకలి అలాటిది. వాని ఆరోగ్యమలాటిది - వానిజీవితం అలాటిది.

అప్పిగుమ్మంలో కూర్చుని చేతిపిల్లకు ఆముదం పడుతూంది - ఊరకే విసుక్కుంటూంది-ఎవరినో ఉద్దేశించి తిడుతూంది - మగడింటికివచ్చేడు గదా అని త్రుళ్ళిపడిలేవడంగాని గడ్డిగంప అందుకోడంగాని ఏమీలేదు - అదితన పనికాదు - ఆముదంపట్టేసి గోనెలో పిల్లను పడుకోబెట్టి పెరటిలోకివెళ్ళి "చంద్రీ" అని రెండు మూడుసారులు కేకపెట్టింది "ఇంట్లో నీళ్ళులేవు గుమ్మంలో కళ్ళాపులేదు - పిల్లకు నీళ్ళోయ్యలేదూ. జాముప్రొద్దయింది - అని విసుక్కుంటూంది. రొస రొస లాడుతూంది.

'అప్పీ!' పుడకపడే' అన్నాడు అప్పుడు - బిడ్డి తే పాలు పితుక్కొని వస్తానన్నాడు.

అప్పి! గుమ్మం ముందు చీపురుతో తుడుస్తూ మంజూరులో పడకుంది - ఉట్టిమీద బిడ్డిఉంది. వెళ్ళినవాడవిన్ని కాగుసోగలేనా విరుచుకొని వచ్చేవా? ఏందారి ప్రొద్దయిపోతూంది. చంద్రి ఎక్కడకోపోయింది చెరువు కెళ్ళాలి - "చంద్రీ! చంద్రీ"

అప్పుడు నోట పుడక పెట్టుకొని బారిగి పంచలోబెట్టి గడ్డిగంప నెత్తినిపెట్టుకొని చేత బిడ్డిపట్టుకొని గొర్రెల దొడ్డిలోకి తడకతలుపుతొలగించుకొని వెళ్ళేడు - గొర్రెలు సందడించేయి- బే అని నొక్కినగొంతుతో అరచేయి. పడుకున్నవి లేచి ఒడళ్ళు గలగలదులుపుకొన్నవి-పాడిగొర్రెకు



పురిషెడేసి పాలచొప్పన బిడ్డనిండా పాలుపితికేశాడు. అప్పుడు – పుడకనమలి నాల్కగీచి కొనుట నభినయించి బ్రద్దలు పారేసి బిడ్డచేతపట్టుకొని ఇలువరంవంకవచ్చేడు - మొర్రోమన్నది చంద్రి - దానికి వాకట్టుగా చెళ్ళుమని పడ్డది చీపురకట్ట మడిమ దాని లేతనడుముమీద - చంద్రి జుట్టు చెంపలకు లాగేసుకొని అమ్మోఅని అర్చి కన్నులు నులుముకుంటూ దొంగచూపున కొరకొరాతల్లినిచూచింది - తల్లితిరుగా చీపురుకట్ట తిరుగవేయబోతూఉంటే అప్పుడడ్డుకొని పెండ్లామును కోపంపడి పాలబిడ్డ ఆమెకందించి - మొలలోచిక్కముసుండి కానీ తీసి చంద్రి చేతిలోబెట్టి - "చంద్రీ - ఎక్కడకూ వెళ్ళకూ మీఅమ్మ కూడువండ వద్దూ ? నీవేమీపని చేయనక్కరలేదు ఈ గుమ్మంలో కూర్చుని చెల్లినాడించు " అని ఓదార్చి" చల్లంది చల్లంది అంటూ గుడిసెలో ప్రవేశించేడు - చంద్రి గోచీకట్టుపైట కొసతో కన్నులొత్తుకొని మొలపిని చుట్టులోదాచిన నున్నపుకాయ తీసి దానిమూతద్రిప్పి దానిలోనికానులర చేతిలో కలిపికొని తండ్రియిచ్చిన కానీదానితో కలిపి ఒకటీ రెండూ అంటూ ఆరుదాకా లెక్కించి - ఊ ! ఇస్తాడు - ఇంకా - ఇస్తాడు - వాళ్ళయ్య దగ్గర రూపాయిలున్నాయి - అంటూ మురిపింతగా మూతిపెట్టి డబ్బులనే ఊరింపుగా నిదానంగా మెడప్రక్కకువంచి చూస్తూంది-

అప్పుడు తడిచెయ్యి తుడుచుకుంటూ గుమ్మంలోకివచ్చి పెదవులసందుల మెతుకులునాల్కతో కూడబెట్టుకొని మ్రింగి త్రేవుమని త్రేన్చి చంద్రీ ! ఇల్లువిడిచి ఎక్కడకూ వెళ్ళకూ ! నేను మందతోలుకుపోతాను. మీఅమ్మ నీళ్ళకు పోతుంది. చెల్లి ఒక్కర్తే పడుక్కుంటుంది గుమ్మంలో కుక్కలు తిరుగుతూఉంటాయి జాగ్రత సుమా-అన్నాడు.

చంద్రి తువ్వబుర్రా గోచికట్టుపినిచుట్టి సంజ్ఞామాత్రంగా తేసి కొన్నపైటా మొలలో నున్నపుగాయఎత్తూ - దొంగచూపూ-మనస్సులోడబ్బులు లెక్కపెట్టుకుంటూంది. సాయంతనాని కేడవతాయి అనుకొని ఉవ్విళ్ళూరుతూంది. తండ్రిమాటలు విన్నాదిగాని వినినట్లే ఆవాక్యాలు విడచేసింది.

అప్పుడు:—ఏం చంద్రీ? అన్నాడు.

చంద్రి:—ఆలాగేనయ్యా అంది.

చిన్నపిల్లలేకానీయండి పెద్దవాళ్ళేకానీయండి వాళ్ళన్నిపనులు యంత్రంలో చక్రంలాగు తిరిగి చేస్తూన్నా వాళ్ళ బుద్ధిమాత్రం ప్రేమగల పదార్థంమీదనే - వారిశరీరాలు - విధికి కట్టుబడ్డా - మనస్సులు స్వేచ్ఛగా ఆ ప్రేమాస్పదమయినవస్తువును విశాలమనోవీధిలో సృష్టించుకొని - అంతరాత్మసహితంగా వారిబుద్ధిచైతన్యాన్నక్కడ ప్రతిష్ఠించుకొని అందులో లీనమయిపోయి - శరీరాన్ని మాత్రం లక్ష్యం లేకుండా కర్మబద్ధంచేస్తారు - కొందరాగాఢప్రేమలో లీనమయిపోయి - చేతిలో పనిని విస్మరిస్తారు.

అప్పిపెద్దకూతురుకు చల్లంది పెట్టి గుమ్మములో కూర్చుండి తింటూ ఉండమని దానుకడవ పట్టుకొని నీళ్ళకు వెళుతూంది.

"చంద్రీ ! ఇల్లుజాగ్రత ! చెల్లిజాగ్రత ! ఎక్కడికీపోకు ఇప్పుడే వస్తాను -

చంద్రి నంజుడు కొన్నవేలనాకుతూ పెంకెచూపులతో తల్లినిచూచి "కానీ యిస్తావా ? అని లొట్టలువేసింది. అప్పికోపంతో తలతాటించి వెడలిపోయింది. చంద్రికి ఊరుబిండి వడియం కానీలాగు కనిపించింది - కంచం ప్రక్కను ఒలికినగంజి చెమ్మలు కానుల ముద్రలలాగు కనిపించేయి - దడదడా గంజిత్రాగేసి కంచం పదిలీవదలకుండా తొలిచి ఇంట్లోపారేసి ఉతగత్తి తలుపు దగ్గరాలాగి నాగవాసమునకు త్రాడుకట్టి - వెడలిపోతూంది - చిన్నసీకాయ గింజలలా గ్రుడ్లతోచూస్తూ వెల్లికితలా పడుక్కొని కాళ్ళు చేతులాడించి అకారణంగా ఆమాయికమే నవ్వుతూన్న చెల్లెలిని చూడనయినా చూడలేదు.తుర్రున పారిపోయింది- తుంట్లమీదికి జారిపోతూన్న పినిచుట్టిగబెట్టికొంటూ చల్లంది తిన్నచెమ్మ పెదవులు సవరించుకుంటూ ఒకచేత చప్పుడు కాకుండానున్నపుకాయ అదిమిపట్టుకొని రెండవచేత మొగానపడుతూన్నపొట్టి జుట్టిగబెట్టుకుంటూ కంది చేలోపడ్డాది - ఆచేరువమైదానంమీద గొఱ్ఱలుకాస్తున్నాడు-వెంకడు. పదహారు షష్ఠిహేడేళ్ళుంటాయి. ముక్కుదూలమునంటుకుపోయిన కమ్మి - మెడలో వెండికంటె చేతుల వెండిమురుగులూ - గడ్డమెత్తు మునుగోలపై తలనాని కొందిచేనువైపే చూస్తూ నిలబడ్డాడు -

చంద్రికి పండ్రెండేండ్లుంటాయి గానిగిడసా-వయస్సుకుతగిన శరీర నిర్మాణంగాని నవకంగాని లేదు. ఇదే బ్రాహ్మణింటి బిడ్డయితే పెండ్లిచేయక తప్పదని - ఏతలమాసినవానికో ఇచ్చి ఏనాంలో పెండ్లిచేసిఉందురు - పెద్దవాళ్ళు చీరా జాకెట్టుతో ఆమెను సింగారించిఉందురు. చంద్రికీ పెండ్లిఅయింది. చిన్న తాతకొడుకు - మూడోయేటనే - పగడాలూ శతమానంఅమకు సాక్షులుగా మెడలో ఎఱ్ఱగా పచ్చగా చూస్తున్నాయి - చంద్రికి తాళిపవిత్రితా-మగడు-కట్టుబాటూ అవేం తెలియవు - ఎంతసేపూ చేలంటా చెట్ల నీడల్లోనూ తిరగడం - కానులు గవిసెంలో కూడబెట్టడమూను - వెంకటసామి తనతో ఆడుకున్నప్పుడల్లా కానీయిస్తాడు - అదేకావాలి - పచ్చని పొలాలూ కమ్మనికందిచేనూ - చల్లనిచెట్టునీడలూ - వెంకటసామి నవ్వుమొగం మొలలో చిక్కంలో డబ్బులూ ఇవ్వన్నీ ఎంతోబాగుండేవి - చంద్రికి - అమ్మకొడితేనేంకానీ యిస్తాడు అయ్య - కానులు సున్నపుగాయలో గలగల లాడితే చంద్రికి ఒళ్ళు జిలజిలలాడేది - వెంకడుతో గొణె బిళ్ళాడేది - కోతి కొమ్మచ్చాడేది - ఇద్దరూ అలసిపోయేవారు - ఆటతో - మధ్యందినమయి చురచురచూచేది సూర్యమండల మాయిద్దరినీ - చెట్లనీడలు పొదుల నాశ్రయించేయి - పొట్టలెగుర వేస్తూ గొఱ్ఱెలొక కొంతసేపు మేపుచాలించి చెట్లనీడలకుపోయేయి - వెంకడు - వేడియూర్పులు తీస్తు చెంద్రివేపుచూచి నవ్వేడు - చంద్రి కానీ యిస్తావా? అంది. వెంకడు కందిచేనువేపు వ్రేలుచూపించేడు - ఇదే వచ్చిమనపెండ్లిపందిర అంటూ చంద్రి, ఆమె వెంట వెంకడు ఆచెట్లలో మ్రింగుడుబోయారు! అదిపందిర ఆటో పెండ్లిఆటో ఏమోదట్టముగా కొమ్మల లమికొన్న ఆ ఊచ మొదళ్ళలో గొంతుకూర్చుని లోపలకు చంద్రి తరువాత వెంకడు మెల్లగా ప్రవేశించేరు. ఏంకనబడుతుంది? ఇంతకూ వారి ఆటనుబట్టి సైసృష్టిమారదుగదా? ఆట ఆటే!

అప్పుడనగా ధాన్యపు దంపునకుపోయింది అప్పి రెండు జాములవేళ ఇంటికివచ్చింది. ఒళ్ళో కూలినూకలూ తల నిండా తవుడూ - చంటిపిల్లను పొరుగు ముసలమ్మకొప్ప చెప్పి వెళ్ళింది. చిన్నకుండ పిడతతో గొఱ్ఱెపాలిచ్చి - ఆముసలిది తనయింటికి అప్పడింటికికూడా కాపే - పిల్లకు సంరక్షకురాలు - పిల్లదూరంగా దొరలిపోయింది. ఏడుస్తూంది చిచ్చో అని కేకపెడుతూ వట్టిగోనెజోకొడుతూందా ముసలిది అప్పియింటికివచ్చేసరికి - అప్పిచటుకున ఆ పిల్లను తీసుకొని అడ్డాల్లోవేసికొని లాలించి పాలిచ్చి తరువాత యింటితలుపుతీసి లోపలకువెళ్ళింది - చంద్రికోసం వీధి రెండువైపులా చూచింది - పాడుముండ లొంగడం మానేసింది - దీని నత్తవారింటికి పంపెయ్యాలని నిశ్చయించుకుంది. ప్రొయ్యిరాజవేసి బియ్యం కడుగుతూంది పెరట్లో. అప్పి వెనుకపాటున గిలగిల సున్నపుగాయలో డబ్బులు చప్పుడుచేస్తూ చంద్రివచ్చింది. 'అమ్మా ఆకలేస్తుంది కూడెట్టవూ?' అంది-పాడుముండా, నీకు కూడు తేదుపో! - చెప్పినట్టు వినని చెడ్డముండవి - నీకు కూడెట్టనుపో! అని కసరింది అప్పి. అయ్యకుకూడోట్టు కెళ్ళొద్దూ? ఇవి గోటి నాకు డబ్బులు - బేడా!

అప్పి - ఎక్కడివీ?

చంద్రి:— వెంకటసామిచ్చేడు. అయ్య కానీయిచ్చేడు-బేడా! వెంకటసామి మంచోడమ్మా డబ్బులిస్తాడు - అప్పి నిజమే అనికూతురుకుచూచి ఏమేమో ఆలోచించుకుంటూ ప్రొయ్యికడకు పోయింది.

చంద్రి వీధిగుమ్మంలో చెల్లిదగ్గర కూర్చొని సున్నపుగాయవిప్పి డబ్బులరచేతులో వెలిపి లెక్కపెడుతూంది. ఏదో తలచుకుంది కిసుక్కున నవ్వింది - అటూయిటూ జంకుగాచూచింది-గోచికట్టు సవరించుకొని సున్నపుగాయ దానిలో భద్రపరచుకొని ముడుతలుపడి గుండెనడుమకు పెనచుకుపోయినపైట చెరగు మడతలు విప్పిపైట సవరించుకుని వక్షంచూచుకొని - ఏదోనోటిలోనే గొణుగుకుంటూ "గడప్పితె గడిమచ్చ! గగ్గోలుగాయడూ! ఊఁ-ఊఁ" అని ఊదిపాడింది. అమ్మా నాకుకూడు - అంబలయినాసరే! అయ్యకు కూడు - పట్టుకొనిపోతా! అని లోపలకు కేకపెట్టింది. మూడోజాముదరియొస్తూంది - ఆగొల్ల వీధియిండ్ల మీద పొగలురేగుతున్నాయి చౌక్కాకువాసన వేస్తూంది కొన్నిగుమ్మాలలో అంబళ్ళు తింటున్నారు - పిన్నవయస్సు వాళ్ళు-ఆవీధిఅంతకూ ఆసమయాన ఒక్క మగపిట్టయినా

లేదు - ఎక్కడో ఒక గుమ్మంలో కాలు సేతులాండిపోయిన ముదుసలివాడుమాత్రం గోనెలో పడుకొని ఉన్నాడు-

చంద్రి - కూటిదాకతలమీద పెట్టుకొని తోడి ఆడు పిల్లలను త్రోవ కడకూ పలుకరిస్తూ, గవిసెం తడవికొంటూ ఊరుదాటింది. తండ్రిగొఱ్ఱెలు కాస్తూన్నచోటుకి సూటిగా పోయింది. అయ్యా! కూడు! కూడు? అంది, పొట్టవెన్నంటు కుపోయింది. పుట్టగోచీ సడలిపోయింది. వెన్నున అడ్డుగా భుజాలమీదికి అదిమి పట్టినమునిగోల పయిచేతుల మడలలు వ్రేలాడుతున్నాయి - పిల్లి గడ్డపువెంట్రుకలు గాలికెగురుతున్నాయి. ఒకటో రెండో పండువెంట్రుకలా పగటి వెలుగులో మరీస్ఫుటంగా మెరుగులేని వెండితీగలలాగు - సున్నపు పుడకలాగు కనబడుతున్నాయి. పొత్తుకకంటుకొనిపోయిన వెండికంటి సల్లబడ్డది - ఆకలి నకనగలాడిస్తూంది - భుజానకఱ్ఱ నేలబెట్టి తలపాగా పీటగా కూర్చొని కూతురు ఉంచిన కూటికుండలోకి ఆనందంచూస్తూన్నాడు - గుటుకలువేస్తున్నాడు. రుచులచేత పుట్టునది ఆకలికాదు. ఆకలి వలన రుచిపుట్టాలి. అదినిజమయిన ఆరోగ్యం - వానికేం కష్మెచ్చున దీసిన శరీరం-నలభై ఏండ్ల వాడూ పాతికేండ్ల వాడిలాగున్నాడు - గంజిమీద తేలవిడచిన పచ్చిమిరెపుగాయనంజుకొని కుండెడు కూడూగుటుకగుటుకలుగా గంజితో కూడా గడగడలాడించేశాడు - చెరువునున్ననీటి వెల్లువకుచేయి కడుక్కొందికి వెళ్ళేడు. చెంద్రికూటిదాక పట్టుని తండ్రివెనుక వెళ్ళింది. ఆతడు చేయీ ఆమెదాకా కడిగికొన్నారు - దాకనీరు దులుపుతూ చంద్రి జాలిగా తండ్రి వంకచూచి "అయ్యా! కానీ ఇయ్యవూ" అంది.

అప్పుడు - అస్తమానంకానీయేనా! పెందిల ఇచ్చిన కానీ ఏంచేసేవు. అదిపెట్టి చక్కడాలు కొనుక్కొ పొమ్మన్నాడు -

చంద్రి వానినసహ్యించుకుంది. కోపంగా మొగంముడుచుకుంది. మారుమాటాడకుండా గిర్రున తిరిగి గృహోన్ముఖి అయింది. ఆమె ఊహాపథంలో వెంకటస్వామీ వెండి కంటే మురుగులూ కనబడ్డాడు - ఎక్కడవిందో ఆపాట దాన్నికొంచెం మార్చితనదిగా చేసుకుంది.

ఓ వాలుగన్నులా ముత్తెమెంకటసోమి నిన్ను నేనూ మరువజాలనోయ్ -

ఓ వాలుగన్నులా మురుగు లెంకటసామి నిన్ను నేను మరువజాలనోయ్ -

ఓ వాలుగన్నులా కంటెవెంకటసామి నిన్ను నేను మరువజాలనోయ్ -

ఓ వాలుగన్నులా కానీ యెంకటసామి నిన్ను నేనూ మరువజాలనోయ్ -

అనిపాడుకుంటూ దూరాన్ని లక్షింపక - దాకలో చేతులూచుకుంటూ పాడుకుంటూ విహారానికి బయల్దేరే పిట్టలను అనుకరిస్తూ వెక్కిరిస్తూ - రెల్లువెన్ను దూసి గాలిలోకి చల్లుతూ, పెసరగాయలు దూసిగీరుతూ వెంకడున్న పొలానికిపోయింది. వెంకటసామీ! మాయయ్య మంచోడు కాడు - కానీ అడుగుతే ఇచ్చేడు కాడు. కందిసేనులో కెంతనీడొచ్చిందో! అని కిచకిచా నవ్వింది. మాటాడకుండా వెంకటసామి కందిచేలో జొరబడ్డాడు వానివెంట చంద్రి.

ప్రొద్దుపోతూంది - మెరుగుమాత్రముంది. ఒకదాని వెనుక నొకటిగా గొఱ్ఱెలరస్తున్నాయి - దొడ్డిమీద బుద్ధి పుట్టి - వెంకడూ చంద్రీకందిచేలో కనుచాటయి కూర్చున్నారు - కూర్చున్నారో పడుక్కున్నారో - నిలబడుటకు మాత్రం అవకాశంలేదు -

ఏవో ఊసులాడుతూ ఇద్దరూ మందవెనుక నడుస్తూ నవ్వుతూ - ఊరుపొలిమేర దాకావచ్చేరు - ఇద్దరియిండ్లూ ఒకవీధిలోనే అయితేనేం - వారుఅక్కడ వేరుపడి ఇద్దరూ చెరిఒకత్రోవనూవచ్చి వారివారి యిండ్లుచేరుకున్నారు - చంద్రినెగాడిగ ప్రమిద దీపపు వెలుగులో పరీక్షించి అప్పి - అమ్మీ నువ్వు రేపటి నుండీగామంచాకట్టుకో గాని గోచీతో పైకిబొండమొసలి లాగు వెళ్ళొద్దని శాశించింది - చంద్రికి సరదా! గొల్లంచుగామంచా కోనప్పుడువేసింది. ఆలాగే కట్టుకుంటానంది. చేతులు మడచి ప్రక్కలకు గ్రుద్దుకుంది - అమ్మా నేను పెద్దదాననయిపోతున్నాను కాదూ! నీలాగు అంది.

## 3

కొన్నాళ్ళయింది. గొల్లవీధిదే సందడంతా-ప్రతి గృహానికీ చందలచప్పుడుతో చేమాకు పెడుతున్నారు. అన్ని ఇలువరముల ముందూఒత్తుగా పేడనీళ్ళుచల్లి తెల్లనిముగ్గులు తీరుస్తున్నారు - అరుగు ఓరలెఱ్ఱమట్టిబురదతో సన్నగా అలికి

నున్న పుచుక్కలు పెడుతున్నారు - కడియము లెగవేసి కొని, కంటెలు సవరించుకుంటూ అంగవస్త్రముమీదకు ముడిచికట్టుకొని, గడ్డాలనాయుడూ, కోరమీసము తో నారి - కులం పెద్దగొల్లనాయకుడూ మొదలయిన వాళ్ళందరూ. వీధినడుమ కాగుమ్రాని మొదట రచ్చరాయిమీద కూర్చుండి - ఏవేవో సాంప్రదాయాలూ, సమారాధనలూ మాటలలో వల్లెవేస్తున్నారు - మాటిమాటికి పండుగంటున్నారు - ఏమిపండుగు, పంచాంగంలో వ్రాసిన పండుగా కాదు - వంశపారంపర్యంగా వస్తూన్న పండుగవాళ్ళకే తెలియాలి. ఆపండుగతత్వం - కులంపెద్ద తో చాలు తప్పకుండా పండుగంతా సాగించగలడు - వానికావిధానం అట్టు పుట్టానీవాళ్ళతో ఆసాంగంజంతయినా సరుసతప్పకుండా నడిపించగలశక్తి ఉంది. ధనం కావాలి-ఇంటిరాబడిని బట్టి పన్నులాగు పావులా మొదలు పదిరూపాయిలదాకా చందాలు వేసి సంచీచేతపట్టుకొని చెట్టుమొదట కూర్చున్నాడు - గొల్లనాయకుడు. వీధిఅంతటకు ఇన్నూరురాటల పందిర వేస్తున్నారు వెట్టిగొల్లలంతా-కమ్మలవాసన పెండ్లియింటి నిస్ఫురింపజేస్తూంది - అందరూ సందడిగాఉన్నారు రేపే మొదలు. దిగబడుతున్నారు - చుట్టుప్రక్కల పల్లెల నుండి చుట్టపక్కాలు తుగిడీ తుగిడీలుగా - గుమ్మాలలో చెరకుపెనాలతో నీళ్ళుంచేరు. పెనంలోడేకి ఉంచేరు. నడచివచ్చిన చుట్టాలుకాళ్ళు కడుక్కొని - ఇంటివారిచే పలుకరింపబడి అన్యోన్యం యోగక్షేమములడుగుతూ రాని వారినిగూర్చి వారట్లు రాకుండుటకు కారణమడుగుతూ చెబుతూ నాయకులను దర్శించి దండాలుపెడుతూ - పందిర కడుతూన్న గొల్లల దండాలందుకుంటూ అతిచంచలత్వ, చకచకసందడి నింపుతున్నారా గొల్లపల్లెఅంతటా -

అప్పిగారింటికి వచ్చినమొదటి చుట్టం, అచ్చోడు - అప్పి పినతండ్రికొడుకు - ఆపయిని ఆల్లుడు - చంద్రికితాళిగట్టినమగడు. పవిరెగడ్డమూ బలుపు మీసమూ- నిండుతలకట్టూ కిత్తలనారనుకూర్చిన కొడితోకజుట్టుముడి - మెడలో ఎఱ్ఱనిచ్చులపట్టు త్రాడూ - చేతికి వెండిమురుగులూ మెడలో వెండికంటె చెవికి కొనకాడా - బిఱ్ఱబిగిసిన క్రొత్తగామంచాకట్టుకొని ఎగగట్టి చేత ఎఱ్ఱగుడ్డ పట్టుకొని ములుకాలు పేలమోపి చెప్పుల చప్పుడుతోవచ్చేడు - వానిని చూచి చంద్రి ఆ వీధిలో ఎక్కడకో చాటు మాటుగ పారిపోయింది.

వెంకటసామి ! ఏడీ ఎక్కడున్నాడు ?

ఎన్ని వీధులూ తిరిగింది. కళ్ళమంతా వెతికింది. కందిచేలోకి వెలుపలనుండి తొంగిమాస్తూ విరియబారి ఖణిల్లుమనేకంఠమెత్తి జాలిగా వెంకటసామీ అని పిలిచింది. ఒకసారి రెండుసారులు - పలుకులేదు - చెట్లమీద పిట్టలుజాలిగా జవాబుచెప్పేయి. గొల్లంచుక్రొత్తకోక - ముక్కులకమ్మలు చెవులనాగులు - గుడ్డపేలికపెట్టి ముడిచికొన్న చెంపకొప్పు - కన్నులకు కాటుక - కలకలలాడుతూంది. చంద్రి ముఖం. ఆముస్తాబులోనే అడవిజీబులో విచ్చపూవులాగు నవయౌవనం తొలకాడుతూంది చంద్రిశరీరాన ఒక చేతికి చంద - ఒకచేతికకడెం - కాలికి కంచుమట్టెలు నీసువెండి అందెలూ కడియాలూ తెమ్మని అయ్యతో పోరుపెట్టింది. అమ్మను అల్లరచేసింది - అవివారు కొనలేదు. తిరిగి బరువుగా నడుస్తూ అనిష్టంగా ఇంటిముఖమయింది. వీధిలో ప్రవేశించింది - పందిరీమొదలది. ఆ పందిరీమీద వెంకటసామి ఉన్నాడని ఆమెకు తెలీదు. క్రిందినుండి నడుస్తూన్న ఆమె హృదయంలో మీదినున్న వెంకడు ప్రతిఫలిస్తున్నాడు - ఆమె ఊహాదర్పణంలో - అదే తలపుతోడ సురసురనుకుంటూ ఇల్లు చేరింది. చీకటిపడినది. గుమ్మములో పందిరక్రింద వాల్చినమంచంమీద కూరుచుండి చెరకు కట్టినములుతున్నాడు అచ్చోడు - మగనిక్రీగంట ఏదో ఏవగింపుతో ఏదో అసంతుష్టితో చూచి లోపలకువెళ్ళింది. తల్లి చంద్రిని చూచి - చంద్రీ మామవచ్చేడు-చూచేవా? అంది నవ్వుతూ ఏమిటితెచ్చాడమ్మా ? అంది చంద్రి. ఏముందివాళ్ళసలే పేదవాళ్ళు దగ్గర వాడు గదా అని నిన్నిచ్చేను-

చం:—అయితే ఎందుకిచ్చేవూ ? అంది - మనస్సులో మాటదాచుకోలేక -

ఆ రాత్రిగావు పండుగారంభం. ఆ పందిట్లో ఒక గొఱ్ఱెపోతును విడచేరు - ముష్కరుడయిన గొల్లడొకడు దానిని బ్రతికియుండగనే దానితోపోరాడుట నటించి దాని కంఠముకొరకి దానిని మునిపంటపైకెత్తి యెగురవైచి నెత్తుటి నోటితో భయంకరములయిన ఎఱ్ఱని చూపులతో వినయ

మందినట్టు సగర్వంగా సభవంకచూచేడు-అందరూ హాహా కారాలతో వానిబలాన్ని మెచ్చుకొన్నారు -

అక్కడ పందిటిలో కాటమరాజుగాధ, చక్కని కంఠంతో ఒకగొల్లయువకుడు పాడుతున్నాడు-కాటమరాజ వతార పురుషుడు. సిద్ధరాజు సామాన్యుడు - కాటమరాజు సత్వమెరుగక ఆలమందల మేపుకొనుటకవకాశమీయడు. వారికిని వీరికిని పోట్లాటజరుగును - దానిలో ఖడ్గతిక్కన పాల్గొనుట – శ్రీ మహావిష్ణువుధేనువయి మందనలంకరించుట పల్లికొండ శాపిచెప్పుట మొదలయిన గాధలెన్నో చారిత్రక విషయలేశమును చరణాలపయిచరణాలుగా పెంచి రాగముతో దానిని మరింతసాగదీసి, భక్తి, వంశమర్యాద, దైవాంశనుబుట్టినవాళ్ళమన్న ఆత్మవిశ్వాసము - వీనితో నిండిన శ్రోతలతో మూడురోజులూ ఇంకా కావాలంటే ఆఖుదురోజులూ కూడా పాడుతారాగా వుపదం - ఇందు చారిత్రక విషయలేశ మాధారంగా గ్రహించబడ్డాది - దివ్యత్వమంతా కల్పింపబడినది.

అక్కమానుజావవండిగావు దేవతకునివేదించి అందరూ ఆరగిస్తారు - ఆ తరువాత విందులు - ఆపయి భాగవతము బొమ్మలాటా మొదలగు ఆటలు కాలం చాలా వేడుకలతో గడుపుతారు.

అర్ధమరేయిఅయింది. ఇంకా భామావేషం తెరలోనే పాడుతూంది. ఇందరుప్రజా నిశ్శబ్దంగా ఇన్నిచోటులా వేడుకలు చూస్తున్నారు - చంద్రీ కొప్పులో పూలూ కోక బిరబిరా అలాతిరుగుతునేఉంది - ఆవేడుకనుండి . యీవేడుకదగ్గరకూ ఇక్కడనుంచి మరియెక్కడకూ - ఆవెన్నెల వెలుగులో దూరంనుండే ఆమెను పసిపట్టేడు వెంకటసామి. చేతికట్టినాని దిగ్గన లేచేడు - ఆసందడిలో ఎవడు లేచేడో ఎవడువచ్చేడో ఎవరికి కావాలి - అందరూ వేడుకలతో తేలిమునుగుతున్నారు - అయితే వెంకటసామిని గుర్తించింది చంద్రి. ఏమీ యెరుగనట్టువైపు ముఖమయి నడుస్తూంది-దూరదూరంగా నడచి ఊరుదాటి సకిలించి ఉండుమని చంద్రిచేరువకు వచ్చేడు వెంకటస్వామి - •

చంద్రి:—కళ్ళంచూడాం! కందిచేనుచూడాం - వెన్నెల వెలుగులో అవెలాగుంటాయో! కాని వెంకటసామీ! నిన్ననల్లా నీకోసం వెతికేను. ఎక్కడకుపోయినావు? ఏదీ నాకు నిన్నను ఏమిచ్చా?

వెంక:—ఏమీలేదు పండుగు సందడిలోఉండి పోయాను - ఇదిగో ఇప్పుడు – మూసినపిడికిలి చూపించేడా కళ్ళం నడుమనిలచి -

చంద్రి:—ఏమిటది పాశ్రలానా? అయితే నాకక్కర లేధు - పండుగు నాడూ పావులావేనా?

వెంక:-(నవ్వుతూ ఊరింపుగా చంద్రిముఖం చూస్తూ చేయివిప్పేడు)

రూపాయి! తెల్లగా దవ్వబిళ్ళలాగు - వానిచేతిలో చంద్రోదయ మయినట్టుంది. చప్పున ఆరూపాయి లాక్కుంది చంద్రి - వానిచేతులో ఇమిడిపోయింది - వాడామెను నలిపేస్తున్నాడు-ఆమె సున్నపుగాయలో రూపాయి దాస్తూంది కోక కట్టుసవరించుకుంటూ. చంద్రుడూ చంద్రీ, వెంకటసామీ ముఫ్ఫురు పెనచుకుపోతున్నారా రేయి రెక్కతో - క్రీనీడలు సినీమా బొమ్మలయి నేలస్నాట మవుతున్నాయి -.కమ్మని గడ్డివాసన నున్ననికళ్ళపు వాకిలి - చల్లని పిల్లగాలి - తీయనివెన్నెల వెలుగు -

ఎంతసేపయిందో - ఎక్కడనున్నారయో వారిహృదయాలు - కాలమెంత కుదించుకు పోయిందో - చంద్రుడు పడమటికొండకు పరుపెట్టేడేమో - ఇద్దరూ అలసేరు - ఇద్దరూ విసుక్కున్నారు - ఇద్దరూ ఇంటివైపు మరలేరు - పిట్టలప్పుడే పిల్లగొంతుకలతో పాడుతున్నాయి - ఇంతసేపూ ఎక్కడున్నావు చంద్రీ? అని అప్పి అడుగలేదు - అచ్చోడా పందిటిలో పడ్డదేపాటు ఒళ్ళెరుగకుండా నిద్రపోతున్నాడు - భళ్లున తెల్లవారింది.

## ౪

పండుగయిందప్పా - మాకోడల్ని తీసుకొని వెళతానన్నాడు అచ్చోడు - కొంతసిగ్గుతో కొంతస్వతంత్రతతో - (భార్యను కోడలంటారు) •

అయ్యో నాయనా తీసికెళ్ళు-నీకిచ్చీశా కనీవస్తువేనూ - ఆడుపిల్ల కన్నవారింట ఎంతకాలముంటుంది - రేపే పయనంకండి - అరిశా బూరేఉన్నాయి. నాగూకొకాపెట్టేను - తీసికెళ్ళు అప్పి - పెనిమిటితో చెప్పింది. అప్పడలాగే కాని మ్మన్నాడు - తలకుతడిగా నూనెరాసి బలుసుకట్టుపన్నెతో తలచిక్కుదీసి నున్నగా మెట్టపెట్టింది చంద్రికి - శాపనవీధి

వెళ్ళి రెండు గన్నేరుపూలు తెచ్చి కొప్పులో దునిమింది - కోక దులిపికట్టుకోమంది - తన మెడలో పెద్ద పగడాల గుత్తిగంటు తీసి చంద్రి మెడలో పెట్టింది - పసుపు, కుంకుమ-పిండివంటలు కొబ్బరికాయలు - అద్దం పన్నె కావిటికెత్తి అల్లునితోకూడ కూతుని తీసికొని ఇరుగుపొరుగులతో చెబుతూ ఊరి బయలుదాకా వెళ్ళి - భద్రము సుమా అనికూతునొప్పచెప్పి - గద్గదిక లోలో మ్రింగుకుంటూ కన్నీరు కొనగోట చిమ్ముకుంటూ తిరిగి తిరిగిచూస్తూ ఇంటికివచ్చేసింది అప్పి - ముందు అచ్చోడూ, వానివెనుక కావటివాడూ - వానివెనుక చంద్రీ ఆ మెహ్హాదయంలో వెంకటసామీ త్రోవపట్టిసాగుతున్నారు. పగ్గాలెరుగని ఉచ్చైశ్శ్రవంలాంటి స్వేచ్ఛాప్రవృత్తిగల ఒకరి హృదయానికి వేరొకరు సారథ్యం వహించడంకంటే దౌర్భాగ్య మింకొకటిలేదు - ఆస్తులు పిత్రార్జితము - ధర్మముననుసరించి నాపీ నేను వానిని నాయిష్టానుసారము పరయోగించుకుంటానంటే సంఘం ఊరుకుంటుంది-హృదయం నాది - నినావరించినసుఖ దుఃఖాలూ నావే - నా ఆభిరుచినిబట్టి వాని నేరుకొని అనువిస్తానంటే వలదంటుంది సంఘం. అయితే చంద్రిహృదయం తవమొలనున్న సున్నపుగాయలోఉంది - పది రూపాయిలకు ఖామందుతాను - దానికి ఆధారంగా నిలచినవాడు వెంకటసామి - వానిని విడిచేసి ఏంచెయ్యడం - మామ పేద వాడని అమ్మచెప్పనే చెప్పింది - అదిగాక వెంకటసామి తనపయిని అధికారం చలాయించలేడు-పైగా ధనమిస్తాడు- మామ కోపిస్తాడు - ధనంలేదు-ఈ ఊహాలే తారుమారుగా తలక్రిందుగా చంద్రి హృదయంలో ప్రాకుతూ ఉన్నాయి

తెల్లవారుజామున చంద్రి వెళిపోయింది - అప్పికంటికీ మంటికీ ధారగా ఏడుస్తూంది - ఇన్నాళ్ళయీ తన్ను విడవకుండా ఉండీ దాగిసందయితే సందుకొసకు పారిపోయీదే- అయితేనేం - అత్తారింటికిపోయింది. పాపం వెళ్ళేంటే మేకలాగు వానివెంటపడ్డాది చెదరినకాటుకా చెక్కులపసపూ. చంద్రీని - పాదాలు ధూళెక్కిపోయి పసపుచెమట కాటుక చెక్కులకలసిపోయి - కన్నులలో నీమతో, గొంతులో గద్గదికతో వానివెంటనడుస్తూంది - వెక్కి వెక్కి యేడుస్తూంది అప్పి-

అప్పి శోకకొంగుతో కన్నులొత్తుకుంది. చందలు చప్పుడయ్యేటట్టు నులుముటవలన చీకట్లుకమ్మిన కన్నులు బాగా విప్పిదృష్టులు నిలుకడ వహించే సరికి ఎట్ట యెదుట అచ్చోడు. ఆందోళనతో నిండిన మొగంతో - రెండుబారల దూరంలో కావటివాడు. ఆశ్చర్యంగా వానిముఖంచూచింది అప్పి. ఏమయిందిరా నాయనా? అని ఆత్రంగా అడిగింది-

కోడలు కనబడదన్నాడు అచ్చోడు - గుమ్మంలో కూలబడ్డాడు గుర్తులేకుండా బయలుచూస్తూ. రివ్వున గాలిరివటలాగు గొల్లవీధంతా వ్యాపించిందీ వార్త - చంద్రి ఏమయింది కనబడదు - పారిపోయింది - మనువిష్టంలేక నూతనో గోతినో పడ్డాది - ఎవరికితో ఒనమాట వాళ్ళాడేరు- వీధులన్నీ వెతిగేరు - నూతులూ గోతులూ వెతిగేరు-చంద్రి కనబడలేదు - అప్పికేమీ తోచిందికాదు - ఎవరిని నిందించడమో తెలిసిందికాదు - ఎవరిమీద కోపించడమో ఎవరి మీద ఏడ్వడమో తెలిసిందికాదు - గొల్లవీధికివీధీ పెల్లవిరుచుకొబడ్డారు - పండుగకు వచ్చినచుట్టాలందరూ పోలేదు - అప్పి మునివాకిలి నిండిపోయింది. ఆడూ మొగా గొల్లతో- “చంద్రిలేదు! చంద్రిలేదు” అని అప్పివిలపిస్తూంది - అప్పుడు గడ్డిగంపతోవచ్చి ఆశ్చర్యంగా చూస్తున్నాడు గుమ్మంలోకి -

౫

పడవక్రిందుభాగం అడవారకంగా ఉంటుది.అన్నిజాతులక్రిందివాళ్ళూ అక్కడేఉంటారు-కేవు తక్కువ చప్పుడి వాళ్ళూ మాదిగవాళ్ళూ మాలవాళ్ళూ కాపువాళ్ళూ గొల్లలూ వీళ్ళంతా రంగం పోయేటప్పుడు వచ్చేటప్పుడు కూడా ఆక్రిందిభాగంలోనే ప్రయాణిస్తారు - అదిచాలా లొగ్గిడిగానూ అసహ్యంగానూ ఉండే జాగా - ఉమ్ములతో నిండిపోతూఉంటుంది. ఏవో ద్రావకాలుపోసి పడవ అధికారులు దానిని, త్రోవచేసుకొని, బాగుచేయిస్తూనే ఉంటారు - ఒకవోర జిలుగుతో జిగజిగలాడే మోత్మెను పెట్టి మీదకూర్చుంది. ఎల్లమ్మ జాతరలో బొమ్మలాగలంకరించుకొని-ముక్కున నత్తూ మంచి ముత్తెపుబులాకీ ఎడమువైపుహంస - చెవుల జల్లీబావిలీలు - వుడక బావిలీలు, కమ్మలు తమ్మలనిండా; మెడలో పెద్దపగడాల కుతిగం

టు, తీగె, నానుపేట కంఠంపూలు - గట్టికంటె చేతుల చంపలూ కడియాలు - వ్రేళ్ళను - బొటనవేళ్ళుతప్ప అన్ని వ్రేళ్ళనూ బంగారపుటుంగరాలు - ఒకవ్రేలినిమాత్రం చేదకా పతిగిన వెండిఉంగరం - కాళ్ళకు గట్టిఅందెలూ కడియాలూ - కాలివ్రేళ్ళకు మట్టెలు - బొద్దుచుట్లు, పిల్లాళ్లు, నగల దుకాణంలాగుంది అనలభై యేళ్ళయువతి - ఆమెకెదురుగా మదువయసువాడే కోరమీసములోనుండి రోసంగా మాటాడుతున్నాడు - ఆమె నిశ్చలంగా ఆ పెట్టెమీద కూర్చుంది. వానిని కొరకొరా చూస్తూంది.

"ఏమీ ఈ డబ్బంతా నాదికాదూ? తెచ్చినవాళ్ళు తేనే తెచ్చేను. ఇంకాఎంతకని ఆర్జించేది. ఆర్జిస్తును ఉండమంటే ఉన్నావా?

ఎంతకాలముండేది. పాతికి సంవత్సరాలయింది; మా వాళ్ళనుమాచి. వాళ్ళున్నారో చచ్చేరో తెలీదు - నేను పోవాలి - ఇంతకూ నీకూ నాకూ ఏమిటి అనుబంధం.

ప్రేమ!

అదెలాటిది? ప్రపంచంలో ప్రేమించదగింది డబ్బు - తక్కినవన్నీ దాని తరువాతే?

అయితే డబ్బుకోసమా నీవు నా వెంటవచ్చింది?

అక్షరాలా? దాని కేమీ సంశయంలేదు.

అయితే ఈడబ్బు నాదికాదూ?

నీదెలాగ వుతుంది? నేనార్జించి కొన్నాను - ఇందులో నీవు దమ్మిడీ అయినారాదు - పో! నీదారి నీది నాదారి నాది.

వానికిక్రోపం హెచ్చి పోయింది. పిడికెళ్ళుమూసి పంళ్లీ పటపటాకొరికి పైబడ బోయాడు - మెడలో త్రాటిలో నున్న తగరపు ఊల మూతిదగ్గరపెట్టికొని ఊదింది - ఒక షరాయికోటు ఫరంగి దొరవచ్చేడు-ఆమెకన్నులు చదివేడు. ఆమె యెదుట నిలచినకోరమీసం కోనారివెంకడు వెంకట సామిని బలిమిని చేతులు పట్టుకొని ఎక్కడకో లాక్కొని పోయాడాదొర.

చంద్రమ్మ వెడలుతూ తిరిగిచూచిన ఆ ఫరంగివానికొక మందహాసం కటాక్షించింది.

పడవ దిగింది చంద్రమ్మ. తెర బయలుదేరిన గొల్లవేళం లాగు. ముందుకావళ్ళతో పెట్టెలూ మూటలూ బిచాణాలూ-మంచం కంచం ఎన్నో సామానులు వదుస్తున్నాయి. వెనుకగొల్ల లక్ష్మిలాగు గలగలానడుస్తూ తాను పుట్టిన గ్రామం ప్రవేశించింది. వీధులలాగే ఉన్నాయి - ఒకటి రెండు క్రొత్త పెంకుటిళ్ళు తప్ప గొల్లవీధిలో ఏమీ మార్పు లేదు-చంద్రమ్మ పుట్టిన యిలువరం అలాగే ఉంది. వాకిట్లో నడుము వంగిన అప్పి తుడుస్తూంది. పాతికేండ్ల యువతి చంద్రమ్మ చెల్లెలు - కళ్ళాపు చల్లుతూంది. వీధి అంతా గుస గుసలు - చంద్రమ్మ సారెకావిళ్ళు దించింది - తల్లి వాకిట్లో - ఏనాడయిందో చంద్రమ్మను విస్మరించింది గొల్ల కులం - ఇప్పుడు మహాలక్ష్మిలాగు ముస్తాబయి నిలచిన చంద్రమ్మను గుర్తుపట్టడానికి - అప్పికి కొంత అవకాశం కావలసివచ్చింది. చిన్ని చంద్రమ్మప్పను ఎరుగనే ఎరుగదు

కులంపెద్ద అంతవరకూ చంద్రమ్మ లేచిపోయినందుకు గాను తప్పువిధించడానికి నూరినకత్తి త్రుప్పుపట్టిపోయింది. ఏమీ? ఆమెలేచిపోయినట్టానవాలేమిటి? రంగంవెళ్ళి ధన మార్జించుకొని తిరుగా వచ్చింది, అని అందరికంటె ముందు తానే సలహాలూ సమాధానాలూ చెబుతున్నాడు.

చంద్రి చంద్రిమ్మయి - చంద్రమ్మనాయురాలయింది. పెంకుటిల్లుకొన్నది. వడ్డీవ్యాపారంచేస్తూంది - గ్రామంలో బాపనవీధిలో పలగట్టులమ్మి పరకాలణా జాగ్రత చేస్తూంది.

చంద్రమ్మ నాయురాలికి బంధుగులూ, స్నేహితులూ వ్యాపారస్థులూ అందరూ ఆగొల్లవీధిలోనే లభ్యమయి నారు -

కొన్నాళ్ళకు గొల్లవీధి డబ్బంతా చంద్రమ్మ నాయురాలింట్లోనే చేరింది - చంద్రమ్మ నాయురాలు నాయకురాలు -

వెంకడేడీ - ఏమోఅని కసురుతుంది చంద్రమ్మ నాయకురాలు - దద్దరిల్లిపోవాలి ఆప్రశ్నఅడిగిన వెంకడి బంధుగు డయినాసరే

నాటికీ నేటికీ వెంకడు మరి ఆగ్రామం రాలేదు - ఆకందిచేనూ లేదు కళ్ళంగడ్డి మొలిచి బంజరయింది. ఇప్పుడాగొల్లవీధికి చంద్రంపేట అనిపేరు -